మచిలీపట్నం: వివిధ సంస్థల ప్రతినిధులు, విద్యార్థుల ప్రదర్శన

గూడూరులో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల నిరసన

వైద్యురాలి హత్యాచార ఘటనపై నిరసన గళం

మచిలీపట్నం(గొడుగుపేట), గూడూరు, న్యూస్‌టుడే: కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం నగరంతో పాటు వివిధ ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన శాంతిర్యాలీని తెదేపా రాష్ట్ర నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ జెండా ఊపి ప్రారంభించారు. ఆయనతో పాటు న్యాయవాదుల సంఘ మాజీ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ తదితరులు మాట్లాడుతూ వైద్యురాలి హత్యాచార ఘటనపై త్వరితగతిన విచారణ పూర్తిచేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తెదేపా నాయకులు పీవీ ఫణికుమార్, స్టార్ కళాశాల డైరెక్టర్ అయ్యప్పస్వామి, ప్రిన్సిపల్ ఎంఎల్ ఆదిత్య, అధ్యాపకులు, విద్యార్థులు,సంస్థ ప్రతినిధులు పాల్గొని నినాదాలు చేశారు.

❖ గూడూరులో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవాడ ప్రశాంతి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక జడ్పీ ఉన్న తపాఠశాల హెచ్ఎం పుష్పలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో ఎల్ఐసీ ఉద్యోగులు, సిబ్బంది నిరసన

పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కల్పించాలి

మచిలీపట్నం(కోనేరు సెంటరు), **న్యూస్‌టుడే:** కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచారాన్ని ఖండిస్తూ ఎల్ఐసీ ఉద్యోగులు, సిబ్బంది గురువారం సంస్థ డివిజన్ కార్యాలయంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఐసీఈయూ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కోట్లాది మహిళలకు తగు రక్షణ లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యాల ఒత్తిడి మేరకు రాత్రి సమయాల్లోనూ మహిళలను పనిచేయాలని చట్టాలను తెచ్చారని, వారి రక్షణ విషయంలో మాత్రం ఎటువంటి నిర్దిష్టమైన చర్యలు లేకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. మహిళా రక్షణ కోసం ఉన్న చట్టాల అమలు సైతం ఘోరంగా ఉందన్నారు. వైద్యురాలి హత్యాచార సంఘటనపై కార్మిక మంత్రిత్వ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తప్పుపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని ప్రదేశాల్లో మహిళల రక్షణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. సంఘ నాయకులు సుధాకర్, చంద్రపాల్, రాజశేఖర్, ఏజెంట్ల యూనియన్ నాయకురాలు ఉదయలక్ష్మి, తదితరులతో పాటు పెద్ద ఎత్తున ఉద్యోగులు క్యాండిల్ ప్రదర్శనలో పాల్గొన్నారు.

‘బకాయిలు చెల్లించకపోవడంతోనే గుత్తేదారుల ఆత్మహత్యలు’

లబ్బీపేట(విజయవాడ సిటీ): వైకాపా ప్రభుత్వం హయంలో రహదారులు, భవనాలు నిర్మించిన బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక కొంత మంది గుత్తేదారులు ఆత్మహత్యలు చేసుకున్నారని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(బీఏఐ)రాష్ట్ర శాఖ ఛైర్మన్ అత్తలూరి నాగమల్లేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం చెల్లించి ఆదుకోవాలని కోరారు. బీఏఐ రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశాన్ని ఎంజీ రోడ్డులోని ఓ హోటల్లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మందికి ఉపాధి కల్పించడంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములైన నిర్మాణ రంగంలోని సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఏఐ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు చెరువు రామకోటయ్య, వల్లభనేని వెంకటేశ్వరరావు, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బి.రాఘవరావు, పి.రాజబాబు, రాష్ట్ర కార్యదర్శి కేవీఎస్ బుచ్చి రాయుడు, రాష్ట్ర కోశాధికారి పి.శేషగిరి రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.నాగేశ్వరరావు, ఎ.కాశీవిశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు నైపుణ్య శిక్షణ, సాంకేతిక విషయాలపై అవగాహన పెంచేందుకు విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్, ఆర్కిటెక్చర్ కళాశాలతో బిల్డర్స్ అసోసియేషన్ ఎంవోయూ కుదుర్చుకుంది. ఈ మేరకు పత్రాలను కళాశాల డైరెక్టర్ ఎస్.రమేష్, ప్రొఫెసర్లు, బీఏఐ ప్రతినిధులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -113 రిటైల్ ధర 135 చికెన్ విత్ స్కిన్ -196, చికెన్ స్కిన్‌లెస్ - 223.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 116, 125, 136 చికెన్ విత్ స్కిన్ - 226 చికెన్ స్కిన్‌లెస్ - 236.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 485 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

పారిశుద్ధ్య సిబ్బంది సమ్మె సైరన్

మచిలీపట్నం(కోనేరుసెంటరు), **న్యూస్‌టుడే:** అపరిష్కృతంగా ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సర్వజనాసుపత్రి, వైద్య కళాశాల పారిశుద్ధ్య సిబ్బంది సమ్మె సైరన్ మోగించారు. పారిశుద్ధ్య నిర్వహణ గుత్తేదారు దాదాపు మూడు సంవత్సరాలుగా తమ జీతాల నుంచి మినహాయించిన సొమ్మును తక్షణం తిరిగి తమ ఖాతాల్లోకి జమచేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సెప్టెంబరు 4వ తేదీ నుంచి సమ్మెబాట పట్టనున్నట్టు సంఘ నాయకులు గురువారం సర్వజనాసుపత్రి ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. సుందరాచారికి సమ్మె నోటీసు అందజేశారు. అఖిల భారత సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంపటి జయకర్ బాబు, ఆస్పత్రి శాఖ అధ్యక్షురాలు టి.దుర్గాభవాని మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ గుత్తేదారు సంస్థ ఫస్ట్ ఆబ్జెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కార్మికుల జీతాల నుంచి మినహాయించుకున్న దాదాపు రూ.1.5 కోట్ల నిధుల దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపించారు. కార్మికుల ఖాతాల్లోకి పీఎఫ్, ఈఎస్ఐల పరంగా జమచేయాల్సిన మొత్తాన్ని స్వార్థ ప్రయోజనాల కోసం వినియోగించుకున్నారన్నారు. దీనిని నిరసిస్తూ శుక్రవారం నుంచి నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతామని, అయినా స్పందన లేకుంటే 4 నుంచి సమ్మెలోకి వెళ్లనున్నట్టు తెలిపారు. దీనిపై సూపరింటెండెంట్ సుందరాచారి స్పందిస్తూ 4వ తేదీలోపే సమస్యలు పరిష్కారం అయ్యేలా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. వైద్యకళాశాల విభాగ అధ్యక్షురాలు ఎం.నీరజ, సంఘ నాయకులు అపర్ణ, రమణ, లక్ష్మిలు సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో ఉన్నారు.

ఆసుపత్రి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్‌కు సమ్మె నోటీసు ఇస్తున్న సంఘ నాయకులు

పాక్షికంగా రైళ్ల రద్దు.. దారి మళ్లింపు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: సాంకేతిక పనుల దృష్ట్యా సెప్టెంబరు 2వ తేదీ నుంచి 29వరకు విజయవాడ డివిజన్‌లో పలు రైళ్లను పాక్షికంగా రద్దు చేయడంతో పాటు దారి మళ్లిస్తున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

★ పాక్షికంగా రద్దయిన రైళ్లు (విజయవాడ, రామవరప్పాడు మధ్య) 07896 మచిలీపట్నం-విజయవాడ, 07769 విజయవాడ-మచిలీపట్నం, 07863 నర్సాపూర్-విజయవాడ, 07866 విజయవాడ-మచిలీపట్నం, 07770 మచిలీపట్నం-విజయవాడ, 07283 విజయవాడ-భీమవరం జంక్షన్, 07870 మచిలీపట్నం-విజయవాడ, 07861 విజయవాడ-నర్సాపూర్.

★ దారి మళ్లించిన రైళ్లు (వయా విజయవాడ, గుణదల, భీమవరం, నిడదవోలు మీదగా)

22643 ఎర్నాకుళం, పాట్నా(సెప్టెంబరు 2,9,16,23 తేదీల్లో), 12756 భావనగర్, కాకినాడపోర్ట్ (సెప్టెంబరు 7,14,21,28 తేదీల్లో), 12509 బెంగళూరు, గౌహతి(సెప్టెంబరు 4,6,11,13,18,20,25,27 తేదీల్లో), 11019 ఛత్రపతి శివాజీ టెర్మినస్, భువనేశ్వర్(సెప్టెంబరు 2, 4, 6, 7, 9, 11, 13, 14, 16, 18, 20, 21, 23, 25, 27, 28 తేదీల్లో), 13351 ధన్‌బాద్, అలెప్పి(సెప్టెంబరు 2వ తేదీ నుంచి 29వరకు), 18111 టాటా, యశ్వంత్‌పూర్(సెప్టెంబరు 5,12,19,26తేదీల్లో), 12376 జెసిది, తాంబరం(సెప్టెంబరు 4,11,18,25తేదీల్లో), 22837 హతియ, ఎర్నాకుళం(సెప్టెంబరు 2,9,16,23 తేదీల్లో), 18637 హతియ, బెంగళూరు(సెప్టెంబరు 7,14,21,28 తేదీల్లో), 12835 హతియ, బెంగళూరు(సెప్టెంబరు 3,8,10,15,17,22,24,29), 12889 టాటా, హతియ(సెప్టెంబరు 6,13,20,27 తేదీల్లో).

కేక్ కోస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తదితరులు

మెగాస్టార్ స్ఫూర్తిప్రదాత

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్వయం కృషితో మెగాస్టార్‌గా ఎదిగిన చిరంజీవి స్ఫూర్తిప్రదాత అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద అన్నారు. చిరంజీవి యువత ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర థియేటర్లో గురువారం మెగాస్టార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత పెద్ద కేక్ కోసి పంచారు. చిరంజీవి యువత, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జనసేన నాయకుడు మండలి వెంకట్రామ్, మత్తి వెంకటేశ్వరరావు, గాజుల శంకరరావు, సిద్దినేని అశోక్‌నాయుడు, బండ్రెడ్డి హరి, పసుపులేటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ❖ స్థానిక వంతెన కూడలిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలి వెంకట్రామ్ కేక్ కోసి పంపిణీ చేశారు. జనసేన, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయంలో 35 కిలోల ఇత్తడి చోరీ

ఆలస్యంగా వెలుగులోకి..

రొయ్యూరు(తోట్లవల్లూరు), న్యూస్‌టుడే : సకలేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి మంజూరైన నిధులు, దాతలు ఇచ్చిన విరాళాలు దారి మళ్లాయని, దేవాలయానికి సంబంధించిన వస్తువులు చోరీకి గురయ్యాయని, ఈ అక్రమాలపై అధికారులకు ఫిర్యాదు చేయగా అసిస్టెంట్ కమిషనర్ ఎం.సంధ్య పలువురు దేవాదాయశాఖ సిబ్బందితో వచ్చి అక్రమాలపై సోమవారం విచారణ చేపట్టారని బీసీ జనగణన సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు లుక్కా వెంకట శ్రీనివాసరావు గురువారం విలేకరులతో చెప్పారు. ❖ ఆలయ పునర్నిర్మాణానికి దేవాదాయ శాఖ సర్వశ్రేయోనిధి నుంచి రూ.75 లక్షలు మంజూరయ్యాయి. స్థానికులతో కమిటీ వేయకుండానే అధికారులే ఏకపక్షంగా నిధులు ఖర్చు చేశారని, ఆ వివరాలు అడిగితే అప్పటి అసిస్టెంట్ కమిషనర్ శాంతి ద్వారా మా కేసు పెట్టించారని ఫిర్యాదుదారు శ్రీనివాసరావు తెలిపారు. అప్పటి మంత్రి జోగి రమేష్ అండతో దాతల నుంచి రూ.లక్షల్లో వసూలు చేసి దోచుకున్నారని ఆరోపించారు. ❖ ధ్వజస్తంభానికి చెందిన ఇత్తడి పోయిందని ఫిర్యాదు చేసినా అప్పటి అధికారులు పట్టించుకోలేదని, సోమవారం గది తాళం తీసి చూడగా కనిపించలేదని ఆలయ అధికారులు చెప్పడం చూసి విచారణకు వచ్చిన అధికారులు నివ్వెరపోయారు. ఆలయ ఈవో కె.సుపద్మాదేవి ఇత్తడి పోయిందని మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ❖ నిధుల దుర్వినియోంపై విచారణ జరిపించి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు, గ్రామస్థులు కోరుతున్నారు. ❖ దీనిపై ఆలయ ఈవో కె.సుపద్మాదేవి వద్ద ‘న్యూస్‌టుడే’ ప్రస్తావించగా 35 కిలోల ఇత్తడి చోరీపై ఫిర్యాదు చేశామని తెలిపారు. నిధుల దుర్వినియోగంపై ప్రశ్నించగా విజయవాడ ఏసీ కార్యాలయానికి వచ్చి తెలుసుకోవాలని ఫోన్ కట్ చేశారు. ❖ అప్పటి ఆలయ కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించిన మోర్ల రామచంద్రరావు వద్ద ప్రస్తావించగా కమిటీగా ఏర్పడి దాతల నుంచి రూ.10 లక్షలు వసూలు చేశామని, వారికి రశీదులు కూడా ఇచ్చామని తెలిపారు. ఈ డబ్బుతో ఆలయం మెరక చేయడానికి, బుసక తోలకానికి, ధ్వజస్తంభం ప్రతిష్ఠకు, భక్తుల భోజనాలకు ఖర్చు పెట్టామని తెలిపారు.

ఈ గదిలోని ఇత్తడి సామగ్రి కనిపించడం లేదు

అచ్యుతాపురం ఘటన దురదృష్టకరం

గిరిపురం(సీతారాంపురం), న్యూస్‌టుడే: అచ్యుతాపురంలోని ఎసెన్షియా ఫార్మా ఘటనపై ఫార్మా అసోసియేషన్ ఆఫ్ ఏపీ (ఫ్యాప్)అధ్యక్షుడు లుక్కా నరేష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్మా ఇండస్ట్రీలో గత ప్రభుత్వంలో పలు భారీ అగ్నిప్రమాదాలు జరిగాయి. అదే సంస్కృతి పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సేఫ్టీ ఆడిట్ నిర్వహించి ఫార్మా కంపెనీల ప్రమాణాలను పెంచేలా కృషి చేయాలన్నారు. క్షతగాత్రుల కుటుంబాలకు రూ.కోటి, తీవ్రంగా గాయపడిన వారికి రూ.50 లక్షలు, పాక్షికంగా గాయపడిన వారికి రూ.25 లక్షలు ప్రకటించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఫ్యాప్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఫార్మా సెజ్‌ల్లో ఉన్నత ప్రమాణాలు ఉన్న కంపెనీలను మాత్రమే ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లను కోరుతున్నానన్నారు. ఫార్మా సెజ్‌ల్లో ఉన్న కంపెనీలపై ‘ఫార్మా సెజ్ సేఫ్ కమిటీ’ వేసి నిరంతరం కంపెనీల పనితీరు తదితర అంశాలపై చర్చించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వెంకట రవిశంకర్, సాంబశివరావు, శ్రీకాంత్‌రెడ్డి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ఖాళీల భర్తీకి దరఖాస్తులు

మచిలీపట్నం(కోనేరు సెంటరు), న్యూస్‌టుడే: రుద్రవరంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపల్ జాన్‌కెనడీ తెలిపారు. ఐదో తరగతిలో ఎస్సీ విద్యార్థులకు 10, బీసీ-సీలకు 10, ఎస్టీలకు 1, బీసీలకు 2, ఓసీలకు ఒక సీటు ఖాళీగా ఉన్నాయన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరానికి సంబంధించి ఎంపీసీ గ్రూపులో బీసీ-సీకి 3, బీసీలకు 1, బైపీసీ గ్రూపులో బీసీ-సీలకు 4, బీసీలకు 2 సీట్లు భర్తీ చేస్తామన్నారు. అర్హులు తమ ధ్రువపత్రాలు, ఫొటోలతో ఈనెల 27 ఉదయం 10 గంటలకు రుద్రవరంలోని గురుకుల పాఠశాలకు హాజరుకావాలని ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్
నమోదిత మరియు కార్పొరేట్ కార్యాలయం: డి.నెం. 1-55, రాజ ప్రాసాదము, 4వ అంతస్తు, వింగ్-I, మసీదు బండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్-84 CIN: U67120TG2007PLCO53327, ఫోన్: 040-41413333, ఫ్యాక్స్: 040-41413301. ఇమెయిల్: co@paras.org.in, వెబ్: www.paras.org.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు గల నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్, 2002 కింద స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్‌కి మెసర్స్ శ్రీ వెంకటరామాంజనేయ ట్రేడింగ్ కంపెనీ నుండి రావల్సిన బకాయి సొమ్ము 31.07.2024 నాటికి రూ.6,51,09,115/- (ఆరు కోట్ల యాభై ఒక్క లక్షల తొమ్మిది వేల ఒకవంద పదిహేను రూపాయలు మాత్రమే) మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు వ్యయాలను రాబట్టుకునేందుకు దిగువ తెలిపిన తేది మరియు ప్రదేశంలో “ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే” ప్రాతిపదికన టెండర్ కమ్ వేలం రూపంలో SARFAESI చట్టం లోని నిబంధనల క్రింద దిగువ సంతకందారుచే విక్రయించబడును.

సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా “ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం” విధానాన్ని అనుసరిస్తూ షెడ్యూలు ఆస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటనను అధీకృత అధికారి జారీచేశారు. ఇ-వేలం తేది, బిడ్ ఫారం దాఖలు చివరి తేది, రిజర్వు ధర, ధరావతు, బిడ్ పెంపుదల మొత్తము మరియు ఇ-వేలం సమయం వివరాలు దిగువనివ్వబడినవి:

ఇ-వేలం తేది: 26.09.2024, తనిఖీ తేది మరియు సమయం: 13.09.2024 ఉ.10.00 గం.నుండి సా.5.00 గం. మధ్య, బిడ్ దాఖలుకు చివరి తేది మరియు సమయం: 25.09.2024 సా.5.00 గం.కు లేదా ఆలోగా, కనీస బిడ్ పెంపుదల: రూ.1,00,000/-, ఇ-వేలం సమయం: ఐటమ్ నెం.1 (ఎ,బి,సి లు ఒక లాట్ క్రింద) మ.1.00 గం.నుండి మ.1.30 గం.వరకు.

★ వేలం ముగింపు సమయానికి ముందు బిడ్ వేయబడినచో, ప్రతిసారి 5 నిమిషాల ఆటో ఎక్స్‌టెన్షన్ క్లాజ్‌తో ఇ-వేలం సమయం అనగా ఇ-వేలం సమయం ప్రతిసారి 5 నిమిషాలు పొడిగించబడును.

అమ్మకం సమయంలో సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauction.com ద్వారా “ఆన్‌లైన్ ఇ-వేలం”లో పాల్గొనవల్సిందిగా ప్రజానీకం కోరబడుచున్నారు. సర్వీసు ప్రొవైడర్ చిరునామా వివరాలు: మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించబడవలసిన వ్యక్తి: 1) శ్రీ ధరణి కృష్ణ, కాంటాక్ట్ నెం.9948182222, ఇ-మెయిల్ ఐడి: 1)dharani.p@c1india.com & 2) andhra@c1india.com

పాల్గొనదలచినవారు/ బిడ్డర్లు ఇ-వేలం అమ్మకం వివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ https://www.bankeauction.com మరియు www.paras.org.in/tenders ను అనుసరించవల్సిందిగా విజ్ఞప్తి మరియు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్, సహాయం, విధానం, ఇ-వేలం వగైరా గురించి ఆన్‌లైన్ శిక్షణ కొరకు, వారి బిడ్ ఫారాల దాఖలు కొరకు మరియు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుట కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవల్సిందిగా కోరబడుచున్నారు. పాల్గొనదలచిన వారు ఇఎండి మొత్తాన్ని RTGS/NEFT/ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క దిగువ తెలిపిన ఇ-వేలం కలెక్షన్ ఖాతాకు జమ చేయవలెను.

ఖాతా నెం.	100631100000229
సెక్యూర్డ్ క్రెడిటార్	మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్
బ్యాంక్	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
శాఖ	మిడ్ కార్పొరేట్ శాఖ, పంజగుట్ట, హైదరాబాద్
IFSC కోడ్	UBIN0577901

పై వేలం పట్టికలో తెల్పిన చివరి తేది లోపు అవసరమైన వివరాలు అనగా ఇఎండి డిపాజిట్ రుజువు, పాన్ కార్డు, ఆధార్, చిరునామా మరియు ఐడి రుజువులతో ఆన్‌లైన్‌లో బిడ్ ఫారాలను దాఖలు చేయవల్సిందిగా ఔత్సాహిక బిడ్డర్లకు విజ్ఞప్తి. ఔత్సాహిక బిడ్డర్లు తగువిధంగా పూరించిన బిడ్‌ఫారం హార్డ్‌కాపీతోపాటు పై డాక్యుమెంట్ల స్వీయ్రధువీకృత కాపీలను రిజిస్టర్డు పోస్టు/ స్పీడ్ పోస్టు/ కొరియర్ ద్వారా ఈ క్రింది చిరునామాలోని దిగువ సంతకందారు చిరునామా: అధీకృత అధికారి, మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ (PARAS) , డోర్ నెం.1-55, 4వ అంతస్తు, ‘రాజ ప్రసాదము’, మసీదుబండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్ 500084 వారికి పంపవలెను ★(తపాలా జాప్యాలు అంగీకరించబడవు.)

ఇ-వేలంలో పాల్గొనే ముందు ఆస్తిని చూసి ఆస్తి వివరాల గురించి మరియు సంబంధిత ఎస్ఆర్ఓ వద్ద దాని రిజిస్ట్రేషన్ గురించి కూడా స్వయంగా సంతృప్తి చెందవల్సిందిగా ఔత్సాహిక బిడ్డర్లకు విజ్ఞప్తి. వివరమైన సందేహ నివృత్తులు, నియమనిబంధనలు, మార్గదర్శనం, షెడ్యూలు ఆస్తి తనిఖీ, ఇ-వేలం అమ్మకానికి ఉంచిన ఆస్తి టైటిల్ డీడ్స్ మరియు ఇటీవలి ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికెట్లను చదువుకొనుట, ఆస్తి టైటిల్ గురించి తగు జాగ్రత్త వహించడం మరియు స్వయంగా సంతృప్తి చెందుటకు సీనియర్ మేనేజర్ (కాంటాక్ట్ మొబైల్ నెం.7032806200, ఇమెయిల్ ఐడి: yaseer@paras.org.in) ను సంప్రదించవల్సిందిగా కూడా ఔత్సాహిక పాల్గొనువారికి విజ్ఞప్తి.

స్థిరాస్తుల వివరం

ఐటమ్ నెం.1 (ఒక లాట్ క్రింద ఎ, బి, సి)	రిజర్వు ధర: రూ.4,40,00,000/–	ధరావతు: రూ.44,00,000/–

ఎ) శ్రీ సూర్యనారాయణ వంకదారు పేరున ఉన్న, కృష్ణా జిల్లా, పామర్రు మండలం, కురుమద్దాలి వద్దగల ఆర్ ఎస్ నెం.140/3 (ఎక.0.47 సెంట్లు), ఆర్ ఎస్ నెం.146/6ఎ (ఎక.0.48 సెంట్లు), మొత్తం ఎక.0.95 సెంట్ల విస్తీర్ణపు నివాస ఖాళీ భూమి (వ్యవసాయేతర) యావత్తు. ఐటమ్ నెం.1: ఎక.0.48 సెంట్లకి సరిహద్దులు: తూర్పు: వి.సూర్యనారాయణ భూమి, పడమర: ఎం. హరిబాబు భూమి, ఉత్తరం: ఎం.వెంకటేశ్వరరావు భూమి, దక్షిణం: ఎం.హరిబాబుచే విక్రయించిన వి.సూర్యనారాయణ భూమి. ఐటమ్ నెం.2: ఎక.0.47 సెంట్లకు సరిహద్దులు: తూర్పు: ఎం.బాలకృష్ణ భూమి, పడమర: వి.సూర్యనారాయణకు చెందిన భూమి, ఉత్తరం: ఎం.విజయ కుమార్ భూమి, దక్షిణం: ఎం.బాలకృష్ణ భూమి.

బి) శ్రీమతి విజయ కుమారి వి పేరున ఉన్న, కృష్ణా జిల్లా, పామర్రు మండలం, కురుమద్దాలి వద్దగల ఆర్ ఎస్ నెం.147 (ఎక.1.48 1/2 సెంట్లు)లోని నివాస ఖాళీ భూమి (వ్యవసాయేతర) యావత్తు. సరిహద్దులు: తూర్పు: శ్రీ విజయ ఆక్వా ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ భూమి, పడమర: శ్రీ విజయ ఆక్వా ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ భూమి, ఉత్తరం: మిన్నకూరి వెంకటేశ్వరరావు భూమి, దక్షిణం: తోట సత్యనారాయణ వగైరా భూమి.

సి) శ్రీమతి విజయ కుమారి వి పేరున ఉన్న, కృష్ణా జిల్లా, పామర్రు మండలం, కురుమద్దాలి వద్దగల ఆర్ ఎస్ నెం.148/1ఎ (ఎక.0.43 సెంట్లు) మరియు ఆర్ ఎస్ నెం.148/1బి (ఎక.1.00 సెంట్లు)లోని మొత్తం ఎక.1.43 సెంట్ల విస్తీర్ణపు నివాస ఖాళీ భూమి (వ్యవసాయేతర) యావత్తు. సరిహద్దులు: తూర్పు: శ్రీ విజయ ఆక్వా ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ భూమి, పడమర: పొలిమేర డొంక, ఉత్తరం: వి. సీతారామయ్య మరియు ఇతరుల భూమి, దక్షిణం: టి.చంద్ర శేఖర రావు భూమి.

అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా www.paras.org.in/tenders ను చూడగలరు.

ప్రదేశం: హైదరాబాద్ — సం/– అధీకృత అధికారి
తేది: 19–08–2024 — పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్

చెరువులో పడవ బోల్తా.. ఇద్దరు యువకుల గల్లంతు

మద్యం మత్తులో ఫొటోలు దిగాలని వెళ్లడంతో దుర్ఘటన

పాయకాపురం(మధురానగర్), న్యూస్‌టుడే: నగరానికి చెందిన అయిదుగురు ముఠా కార్మికులు మద్యం మత్తులో సెల్ఫీ దిగేందుకు పడవతో చెరువులోకి వెళ్లారు. ఈ క్రమంలో పడవ బోల్తా పడడంతో అయిదుగురూ నీళ్లలో పడిపోయారు. వీరిలో ముగ్గురు ఈదుకుంటూ ఒడ్డుకు రాగా, ఇద్దరు నీటిలో గల్లంతయ్యారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

ముఠా కార్మికులైన రాజీవ్‌నగర్‌కు చెందిన పిల్లి శివరాజ్, పెరుగు నాగార్జున, పెరుగు నవీన్, షేక్ లాల్‌జాన్ బాషా, రాణిగారితోటకు చెందిన రవికుమార్ గురువారం పని లేకపోవడంతో కుందావారి కండ్రికకు ఇచ్చారు. అక్కడ మద్యం తాగి పాతపాడు వెళ్లారు. సాయంత్రం 5.30 గంటల సమయంలో చెరువు వద్ద కూర్చున్నారు. అక్కడ ఉన్న చెరువు వాచ్‌మెన్ పాల్‌తో కలిసి మళ్లీ తాగారు. ఆ తరువాత చెరువులోకి వెళ్లి సెల్ఫీ దిగి వస్తామని చెప్పి చేపలకు మేత వేసే ఇనుప బోటులో అయిదుగురు లోపలకు వెళ్లారు. మద్యం మత్తులో ఉన్న వీరు పడవలో అటు ఇటు కదలడంతో అది ఒక్కసారిగా బోల్తా కొట్టింది. దీంతో అయిదురూ నీళ్లలో పడిపోయారు. వీరిలో నాగార్జున, నవీన్, లాల్ జాన్‌బాషాలు ఈదుకుంటూ ఒడ్డుకు వచ్చారు. పిల్లి శివరాజ్(23), రవికుమార్(21) నీళ్లలో మునిగిపోయారని బయటకు వచ్చిన ముగ్గురు చెబుతున్నారు. ఒడ్డున ఉన్న వాచ్‌మెన్ పాల్ నీళ్లలోకి వెళ్లి కాపాడేందుకు ప్రయత్నించినా ఆయన కూడా మత్తులో ఉండడంతో ఏం చేయలేకపోయారు.

గాలింపు చర్యలు..సమాచారం అందుకున్న నున్న సీఐ కృష్ణమోహన్..యువకుల గల్లంతు విషయాన్ని పైఅధికారులకు తెలియజేశారు. దీంతో డీసీపీ టి.హరికృష్ణ, ఏసీపీ రాజారావులు హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. ఈలోగా జోరున వాన పడడంతో రక్షణ చర్యలకు ఆటంకం ఏర్పడింది. అయినప్పటికీ వానలోనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది గల్లంతైన వారి కోసం గాలింపు చేపట్టారు. గజఈతగాళ్లను కూడా రంగంలోకి దింపారు. అయితే గల్లంతైన వారి జాడ తెలియరాలేదు.

వాచ్‌మెన్ పాల్‌తోపాటు ఒడ్డుకు ఈదుకుంటూ వచ్చిన వారితో మాట్లాడుతున్న డీసీపీ టి.హరికృష్ణ

పాము కాటుతో ఇద్దరి మృతి

చిన ఓగిరాల(ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: పాముకాటుకు గురై కౌలు రైతు కందుకూరి రాజు(35) మృతి చెందిన ఘటన మండలంలోని చిన ఓగిరాలలో గురువారం చోటుచేసుకుంది. రాజు క్యాబేజి, పసుపు పంటలు సాగుచేస్తున్నారు. నీళ్లు పెట్టేందుకు పొలానికి వెళ్లారు. ఈ క్రమంలో ప్లాస్టిక్ ట్యూబ్ మడత తీస్తుండగా అందులో ఉన్న పాము కాటేసింది. వెంటనే అతడిని తోటి రైతులు, కుటుంబ సభ్యులు వైద్యచికిత్సల కోసం ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందారు. ఇతడికి భార్య, ఐదేళ్ల కుమార్తె, రెండేళ్ల కుమారుడు ఉన్నారు. అప్పటి వరకు తమతో ఉన్న రాజు పాము కాటుకు గురై మృతి చెందడాన్ని భార్య, కుటుంబీకులు తట్టుకోలేక తీవ్రంగా విలపిస్తున్నారు. మృతుడు నివసిస్తున్న చిన ఓగిరాలలోని పటమట కట్ట ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

పెనమలూరు, న్యూస్‌టుడే: కోడూరుకు చెందిన కడవకొల్లు సుబ్బారావు(60) పాము కాటుకు గురై మృతి చెందారు. పెనమలూరు పోలీసుల కథనం ప్రకారం.. సుబ్బారావు కొంతకాలం నుంచి తాడిగడపలో పశువులను మేపుతూ జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 21వ తేదీన పశువులకు పచ్చగడ్డి కోయడానికి పొలానికి వెళ్లారు. గడ్డి కోస్తుండగా ఇతడిని తాచుపాము కాటేసింది. వెంటనే అతడిని నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాజు మృతదేహం

చెక్కు బౌన్స్ కేసులో జైలు

ఉయ్యూరు, న్యూస్‌టుడే: చెల్లని చెక్కు కేసులో కానూరు వాసికి ఏడాది జైలుశిక్ష, రూ.99 వేలు జరిమానా విధిస్తూ ఉయ్యూరు జూనియర్ సివిల్ కోర్టు 10వ అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కె.శ్రీకాంత్ గురువారం తీర్పు చెప్పారు. పోలీసుల కథనం ప్రకారం.. పమిడిముక్కల మండలం తాడంకి గ్రామానికి చెందిన సిద్ధినేని బసవరాజు నుంచి కానూరుకు చెందిన ఆరేపల్లి శ్రీనివాసరావు 2016 అక్టోబరు 11వ తేదీన రూ.లక్ష అప్పుగా తీసుకున్నాడు. శ్రీనివాసరావు 2018 సెప్టెంబరు 27న బసవరాజుకు రూ.65 వేలకు చెక్కు ఇచ్చాడు. సొమ్ము తీసుకునేందుకు బసవరాజు బ్యాంకులో చెక్కు జమ చేయగా ఖాతాలో నగదు లేక చెల్లలేదు. అతను శ్రీనివాసరావుపై కేసు వేయగా విచారణ అనంతరం గురువారం న్యాయమూర్తి పైవిధంగా తీర్పు ఇచ్చారు. బసవరాజు తరపున సీనియర్ న్యాయవాది చంటిబాబు ఈ కేసు వాదించారు.

91.9FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 91699 22299.

BUSINESS OFFER

రియల్ ఎస్టేట్‌లో పార్ట్ టైమ్ వర్క్ చేయడం ద్వారా మంచి ఆదాయం సంపాదించడం & ఫీల్డ్ వర్క్ లేకుండా కస్టమర్లను సంపాదించడం అను అంశంపై ఉచిత సెమినార్. ✆ 9849416132.

REAL ESTATE

AP రాజధాని అమరావతికి 30 కి.మీ దగ్గరలో ఎకరం 45 లక్షలు ప్రతి ఎకరాకి అప్రోచ్ రోడ్డు సౌకర్యం కలదు. మొత్తం 100 ఎకరాల వెంచర్, రాజధాని ORR రోడ్డు లోపల వైపు. చౌదరి 99636 29649.

PLOT FOR SALE

అమరావతి రాజధానికి అతి దగ్గరలో సీడ్ యాక్సిస్ రోడ్ మరియు ఇన్నర్ రింగ్ రోడ్‌కి అతి సమీపములో ప్లాట్లు అమ్మకానికి కలవు. ✆ 91770 56787, 79892 38758.

CRDA ప్లాట్లు: బందరు రోడ్డు బైపాస్‌కి కంకిపాడు టోల్‌గేట్‌కి దగ్గర & గుంటూరు అమరావతి రోడ్డులో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వెనుక 80, 40 అ|| రోడ్లుతో బ్యాంక్ లోన్ & EMI ✆ 98665 93312.

రాజధాని అమరావతి పూలింగ్ దగ్గరలో పెదపరిమి నందు గజం 15,000/- లో ఓపెన్ ప్లాట్స్ కలవు సం|| 91770 56787.

CRDA Approved, House Sites for Sale. విజయవాడ, బెంజిసర్కిల్‌కి 30 ని||లు ప్రయాణం. కృష్ణా జిల్లా, పామర్రు మండలం, పామర్రు గ్రామంలో విజయవాడ-మచిలీపట్నం హైవేలో పామర్రు ఫ్లైఓవర్ దగ్గర సర్వీసు రోడ్డుకు చేర్చి 1) 160 చ||గ||, 2) 40 అడుగుల రోడ్‌కు చేర్చి 1924 చ||గ|| ఇండ్ల స్థలములు అమ్మకమునకు కలవు. టి.కె.విశ్వేశ్వరరెడ్డి. ✆ 94401 79277.

WANTED

AP రాజధాని అమరావతిలో ల్యాండ్ పూలింగ్ ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్రదించగలరు. (నో మీడియేటర్స్) ✆ 81429 75999.

లబ్బీపేటలో 300 నుంచి 400 చదరపు గజాల ఇంటి స్థలం కావాలని ఎన్నారై కోరుతున్నారు. 9398013834 కు కాల్ చేయండి

TO LET

3BHK Flat Rent. Sri Lakshmi Grandeur. AS Ramarao Road, 1st Lane, Jayaprakash Nagar, Near Amma Kalyana Mandapam: VJA. ✆ 93462 22353.

JOBS

బైక్‌రైడ్స్‌తో సంపాదన పక్కా 2000/- Day మన విజయవాడ మంగళగిరి, తెనాలి, గన్నవరం & ఉయ్యూరు ఏరియాలలో P/F టైం జాబ్ 0% కమిషన్. డైలీ/ వీక్లీ ఇన్సెంటివ్స్. 9440798596, 040-48937615.

NTR జిల్లా అమెజాన్ పార్సెల్స్ డెలివరీ చేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. జీతం: 12,000/- నుండి 25,000/-. Ph: 89853 50750, 85559 92038

క్రాంతి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ VJA ఆటోనగర్ ఆఫీస్ నందు గుమస్తాలుగా పనిచేయుటకు 10 ఆపై చదివి 30 సం.లోపు గల మేల్ అభ్యర్థులు కావలెను. బ్యాచిలర్స్‌కు వసతి సౌకర్యం కలదు. సంప్ర ✆ 88863 24444.

Wanted Computer Faculty with Any Degree Work in C-dat Computers, Machilipatnam. Sal: 10,000 to 15,000. ✆ 99480 24645, 95054 24645.

లేడీ రిసెప్షనిస్ట్‌లు కావలెను. హోటల్ Sky Ridzలో పనిచేయుటకు, లేడీ రిసెప్షనిస్ట్‌లు, రూమ్ సర్వీస్ బాయ్స్ కావలెను. బిగ్ బజార్ ఎదురు సందు, గవర్నర్‌పేట, VJA-2. ✆ 98481 15162.

డెలివరీ బాయ్స్ కావలెను. DTDC కొరియర్ ఆఫీస్, కామయ్యతోపు, విజయవాడ నందు తాడిగడప, పద్మజనగర్ ఏరియాలలో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను, మంచి జీతం. Ph. 93987 77702.

DRIVERS

లారీ డ్రైవర్లు కావలెను
క్రాంతి రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ విజయవాడ నందు 2024 MODEL EICHER లారీలు నడుపుటకు హైవీ లైసెన్స్ కలిగిన లారీ డ్రైవర్లు ఈ క్రింది ఫోన్ నెంబర్ నందు సంప్రదించగలరు
90 74 30 99 99

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం